క్లుప్తంగా

రేపు డీర్ పార్కులో స్వచ్ఛత హీ సేవ

మన్సూరాబాద్: జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా (జీఎస్ఐ) సదరన్ రీజియన్ ఆధ్వర్యంలో మహావీర్ హరిణ వనస్థలి జాతీయ పార్కు (డీర్‌పార్కు)లో అక్టోబర్ 1న స్వచ్ఛత హీ సేవ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జీఎస్ఐ అడిషనల్ డైరెక్టర్ జనరల్ అండ్ హెచ్‌ఓడీ సీహెచ్ వెంకటేశ్వర్‌రావు తెలిపారు. శుక్రవారం కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ, భారత ప్రభుత్వ మార్గదర్శకాలకు కట్టుబడి చెత్త రహిత భారతదేశం కోసం ఏక్ తారీఖ్ ఏక్ గంట.. ఏక్ సాథ్ కార్యక్రమాన్ని డీర్ పార్కులో నిర్వహించనున్నట్లు చెప్పారు. కార్యక్రమంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు కరపత్రాల పంపిణీ చేస్తున్నామన్నారు. జీఎస్ఐ ప్రధాన కార్యాలయంలో ఉచిత వైద్య పరీక్షలు, రక్తదాన శిబిరాలు, మొక్కలు నాటడం, శ్రమదానం పారిశుద్ధ్య కిట్ల పంపిణీ తదితర కార్యక్రమాలను పక్షం రోజుల పాటు నిర్వహిస్తామని చెప్పారు.

బీజేవైఎం అధ్యక్షుడిగా జయతేజ చౌదరి


నియామక పత్రం అందుకుంటున్న జయతేజ చౌదరి

మన్సూరాబాద్: బీజేవైఎం మన్సూరాబాద్ డివిజన్ అధ్యక్షుడిగా డివిజన్ హయత్‌నగర్ పరిధి శ్రీగాయత్రినగర్‌కాలనీకి చెందిన సబ్బినేని జయతేజ చౌదరి నియమితులయ్యారు. ఈ మేరకు శుక్రవారం బీజేపీ రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షుడు సామ రంగారెడ్డి నుంచి నియామక పత్రం అందుకున్నారు. తన నియామకానికి సహకరించిన కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి, డివిజన్ అధ్యక్షుడు నాంపల్లి రామేశ్వర్‌లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

వైభవంగా రాహు కేతు పూజ


పూజలో పాల్గొన్న కార్పొరేటర్ లచ్చిరెడ్డి

ఎల్‌బీనగర్: రంగారెడ్డి జిల్లా కొంగరకలాన్‌లోని పీఎస్ఆర్ శ్లోక కన్వెన్షన్‌లో శ్రీరాజరాజేశ్వరి శక్తి పీఠం ఆధ్వర్యంలో మొల్లూరి నవీన్‌శర్మ నిర్వహించిన మహాకాల సర్పరాహు కేతు పూజా మహోత్సవాన్ని శుక్రవారం వైభవంగా నిర్వహించారు. బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి హాజరై పూజలో పాల్గొన్నారు. రంగారెడ్డి జిల్లా అర్బన్ కార్యవర్గ సభ్యులు నర్సింహారెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ప్రోత్సహించాలి


వైద్య విద్యార్థులను సత్కరిస్తున్న సామ రంగారెడ్డి

హస్తినాపురం: విద్యలో అత్యుత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని రంగారెడ్డి అర్బన్‌జిల్లా బీజేపీ అధ్యక్షుడు సామ రంగారెడ్డి అన్నారు. హస్తినాపురం డివిజన్ పరిధిలోని శ్రీరమణకాలనీకి చెందిన మెడిసిన్‌లో సీటు సాధించిన కె.దీపిక, బీఆర్ మోనికతో పాటు చదువులో ఉత్తమ ప్రతిభ కనబర్చిన బీఆర్ జాహ్నవి, ఎం.సంధ్యారాణి, రౌండి రితిక, రౌండి రుచితలను రంగారెడ్డి శాలువకప్పి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎరుకల మల్లేశ్‌గౌడ్, గౌని వెంకటేశ్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, కాలనీ ప్రతినిధులు బాలాజీరావు, ప్రశాంత్, దోమలపల్లి సుధాకర్, సంతోష్, రాజశేఖర్, రామచంద్రజీ, సుధాకర్‌రెడ్డి, శ్రీకాంత్, గోల్డ్ వెంకట్‌రెడ్డి, గౌతమ్‌కృష్ణ, శ్రీశైలం, రౌండి శ్రీనివాస్‌యాదవ్, తిరుమలేశ్ తదితరులు పాల్గొన్నారు.

సేవా భావంతో వైద్య సేవలందించాలి

హస్తినాపురం: వ్యాపార దృక్పథంతో కాకుండా సేవా భావంతో ఆసుపత్రుల్లో వైద్యం అందించాలని హస్తినాపురం డివిజన్ కార్పొరేటర్ బానోతు సుజాతానాయక్ అన్నారు. శుక్రవారం హస్తినాపురం సాగర్‌రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన విపంచి క్లినిక్‌ను కార్పొరేటర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సుజాతానాయక్ మాట్లాడుతూ, పేద, మధ్య తరగతి వర్గాలకు అందుబాటులో ఉండేలా వైద్యం అందించాలన్నారు. కార్యక్రమంలో విపంచి క్లినిక్ నిర్వాహకులు డాక్టర్ వినోద్, శ్రావ్య దంపతులు, గోపిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, పండాల రాజశేఖర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మలక్‌పేటలో 'ఐ టెక్ న్యూక్లియస్'



ఐటీ టవర్ ప్రధాన ద్వారం నమూనా


మలక్‌పేటలో ఐటీ హబ్ వ్యూ

- ఐటీ టవర్ పనులకు నేడు లేదా వచ్చేనెల 3న కేటీఆర్ శంకుస్థాపన?
- 10.35 ఎకరాలలో
- రూ.1032 కోట్లతో నిర్మాణం
- త్వరలో కేటీఆర్ చేతుల మీదుగా పనులు ప్రారంభం

మలక్‌పేట: నగరంలోని పలు ఐటీ ప్రాంతాల మాదిరిగానే మలక్‌పేట కూడా ఐటీ సెక్టార్‌గా మారబోతుంది. మలక్‌పేట పేరు చెప్పగానే ఒకప్పుడు 'టీవీ టవర్' గుర్తుకొచ్చేంది. ఇప్పుడు 'ఐటీ టవర్' ఐకాన్‌గా మారబోతోంది. ఐటీ టవర్ తొలివిడత పనులకు శంకుస్థాపన చేయడానికి మూసారంబాగ్ మెట్రోమాల్ వెనుక ఎంసీ క్వార్టర్స్‌ను తొలగించి శంకుస్థాపన ఏర్పాట్లు చేశారు. సెప్టెంబర్ 29న ఉంటుందని భావించినా.. అదే రోజున కేటీఆర్ వనపర్తికి వెళ్తుండటంతో శంకుస్థాపన వాయిదా పడింది. నేడు (ఈనెల 30న) లేదా అక్టోబర్ 3న ఐటీ టవర్ శంకుస్థాపన ఉండవచ్చని అధికారులు అంటున్నారు.

ఎంసీ క్వార్టర్స్‌లో ఏర్పాట్లు..

దిల్‌సుఖ్‌నగర్‌కు ఓల్డ్ సిటీకి మధ్యలో విజయవాడ జాతీయ రహదారిపై ఉన్న మలక్‌పేట ప్రభుత్వ క్వార్టర్స్‌లో ఐటీ హబ్ నిర్మించడానికి 2021 జూలైలో తెలంగాణ స్టేట్ ఇండస్ట్రీయల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ లిమిటెడ్ అంగీకారం తెలిపింది. జాతీయ రహదారి సమీపంలోని 65 ఎకరాలలో ప్రభుత్వ ఉద్యోగుల క్వార్టర్స్ ఉన్నాయి. తెలంగాణ ఏర్పడిన తర్వాత దాదాపు 80 శాతం క్వార్టర్లు ఖాళీగా ఉన్నాయి. ఐటీ హబ్ ఏర్పాటు కోసం ప్రభుత్వ స్థలాల సేకరణ చేపట్టింది. ఐటీ హబ్ ఏర్పాటుకు అనుకూలంగా ఉందని ఎమ్మెల్యే అహ్మద్ బలాల అసెంబ్లీలో ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు. ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ ఆదేశాల ఈ మేరకు ఐటీ నిపుణుల బృందం పర్యటించి నివేదికను రూపొందించింది. ప్రభుత్వ ఎంసీ క్వార్టర్స్‌లో 10.35 ఎకరాల స్థలాన్ని కేటాయించారు. రూ.1032 కోట్ల వ్యయంతో నిర్మించేందుకు మార్గం సుగమమైంది. ఐటీటవర్ 21 అంతస్తుల ఈ భవనం పేరును 'ఐ టెక్ న్యూక్లియస్' గా రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ ఖరారు చేయగా.. నాలుగేళ్ల లోపు నిర్మాణం పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది.

ఐటీ టవర్ కల సాకారమవుతోంది



ఎన్నో రోజులుగా ఎదురు చూస్తున్న ఐటీటవర్ ఏర్పాటు కల సాకారం కాబోతోంది. త్వరలో ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ నిర్మాణ పనులు ప్రారంభిస్తారు. కేటీఆర్‌తో పాటు పలువురు రాష్ట్ర మంత్రులు, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ పాల్గొంటారు. ఐటీ టవర్ ఏర్పాటుతో గ్రేటర్ హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలకు చెందిన నిరుద్యోగులకు, యువతకు ఉపాధి అవకాశాలు దక్కనున్నాయి. నియోజకవర్గ అభివృద్ధికి ఐటీ టవర్ దోహదపడనుంది.

\- అహ్మద్ బలాల, మలక్‌పేట ఎమ్మెల్యే

ఆరోగ్యవంతుడే అసలైన కోటీశ్వరుడు


ఓజోన్ హాస్పిటల్‌లో సీపీఆర్ క్యాంపును ప్రారంభిస్తున్న హాస్పిటల్ చైర్మన్ సత్యసాయి ప్రసాద్

దిల్‌సుఖ్‌నగర్: ఎలాంటి అనారోగ్య సమస్యలు లేని ఆరోగ్యవంతుడే అసలైన కోటీశ్వరుడని కొత్తపేటలోని ఓజోన్ హాస్పిటల్స్ చైర్మన్ బీవీ సత్యసాయి ప్రసాద్ అన్నారు. శుక్రవారం వరల్డ్ హార్ట్ డే సందర్భంగా ఆర్‌కేపురంలోని ఓజోన్ ఆసుపత్రిలో నిర్వహించిన సీపీఆర్ క్యాంపు కార్యక్రమానికి కొత్తపేట, గడ్డిఅన్నారం కార్పొరేటర్లు పవన్ కుమార్, బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, ఆహార అలవాట్లు అనారోగ్యానికి దారి తీస్తాయన్నారు. మద్యపానం, ధూమపానం వంటి దురలవాట్లకు దూరంగా ఉంటూ ప్రతిరోజు వ్యాయామం చేయాలని సూచించారు. ఓజోన్ హాస్పిటల్ ఆధ్వర్యంలో రాచకొండ కమిషనరేట్‌లోని అన్ని పోలీసుస్టేషన్ల సిబ్బందికి సీపీఆర్‌పై శిక్షణ, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో మేనేజింగ్ డైరెక్టర్ దీప్తి, చీఫ్ కన్సల్టెంట్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ వైపీ రాజు, సీఓఓ డాక్టర్ శ్రీనివాసరావు, డాక్టర్ ఇంద్రసేన్ రెడ్డి, డాక్టర్ రంజిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వ్యాయామంతో హృద్రోగాలు దూరం


5కే రన్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

లింగోజిగూడ: వ్యాయామం చేయడం ద్వారా గుండె సంబంధిత (హృద్రోగాలు) రోగాల నుంచి మనల్ని మనం కాపాడుకోవచ్చని ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. ప్రపంచ గుండె దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఎల్‌బీనగర్ బైరామల్‌గూడ అవేర్ గ్లోబల్ ఆసుపత్రి ఆధ్వర్యంలో 5 కే రన్‌ను నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, ఆసుపత్రి సీఈఓ డాక్టర్ కరుణాకర్‌రెడ్డితో కలిసి 5కే రన్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గుండె సంబంధిత వ్యాధులతో చిన్న వయసులోనే చనిపోతున్న ఘటనలు నిత్యం వెలుగు చూస్తున్నాయని అన్నారు. ఆహార అలవాట్లను మార్చుకోవాలని, ప్రతి ఒక్కరూ వ్యాయామం చేయాలని సూచించారు. కార్యక్రమంలో వైద్యులు రాజీవ్‌గార్గ్, ముఖేష్‌రావు, సంజీవరావు, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

మహిళల స్వావలంబనకు కేసీఆర్ కృషి: ఎమ్మెల్యే


పాల్గొన్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, కమలా సుధీర్‌రెడ్డి తదితరులు

వనస్థలిపురం: అన్ని రంగాల్లో మహిళల స్వావలంబన, సాధికారత కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ అవిరళ కృషి చేస్తున్నారని ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం హస్తినాపురం జీవీఆర్ కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించిన ఎల్‌బీనగర్ నియోజక వర్గం మహిళల ఆత్మీయ సమ్మేళన సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మహిళల కోసం కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, ఒంటరి మహిళలకు పింఛన్లు, కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్, ఆరోగ్య మహిళ, షీ టీమ్స్, భరోసా కేంద్రాల ఏర్పాటు, మార్కెట్ కమిటీలలో మహిళలకు రిజర్వేషన్లతో పాటు త్వరలో గృహలక్ష్మి పేరిట ఇల్లు నిర్మించుకునేందుకు రూ. 3 లక్షల ఆర్థిక సాయం ప్రకటించారన్నారు.ప్రభుత్వ పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ దయానంద్ గుప్తా, జయచంద్రారెడ్డి ఛారిటబుల్ ట్రస్ట్ చైర్‌పర్సన్ కమలా సుధీర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్లు గజ్జల సుష్మ మధుసూదన్ రెడ్డి, పద్మా శ్రీనివాస్, చెరుకు సంగీత ప్రశాంత్‌గౌడ్, ముద్రబోయిన శ్రీనివాస రావు, కొప్పుల విఠల్ రెడ్డి, జిట్టా రాజశేఖర్‌రెడ్డి, జిన్నారం విఠల్‌రెడ్డి, సాగర్‌రెడ్డి, కర్మన్‌ఘాట్ హనుమాన్ ఆలయ చైర్మన్ నల్ల రఘుమారెడ్డి, నాయకులు ఈశ్వరమ్మ యాదవ్, అనంతుల రాజిరెడ్డి, డివిజన్ల మహిళా నాయకురాళ్లు,స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.


మహిళల ఆత్మీయ సమ్మేళన సభకు హాజరైన మహిళలు

ఆరోగ్యంపై అప్రమత్తత అవసరం

పహాడీషరీఫ్: ఆరోగ్యంపై ప్రతీ ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని జల్‌పల్లి మున్సిపల్ కమిషనర్ ఎస్.వసంత అన్నారు. జల్‌పల్లి మున్సిపాలిటీ కార్యాలయంలో సిబ్బందికి బాలాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఆదిత్య చక్రవర్తుల సిబ్బందికి బీపీ, షుగర్ తదితర వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులను అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. మున్సిపాలిటీలో పనిచేసే సిబ్బంది ఉదయం 5 గంటల నుంచే విధుల్లో ఉంటూ మున్సిపాలిటీని స్వచ్ఛతగా ఉంచడంలో ఎంతో కృషి చేస్తారన్నారు. వారికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని కోరడంతో వైద్యులు స్పందించి శిబిరాన్ని ఏర్పాటు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌ఓ నర్సింగ్ రావు, హెచ్‌ఈఓ వినోద్, ఆరోగ్య కార్యకర్తలు అజయ్, సైదులు, స్నేహలత, మౌలానా, సద్గుణ తదితరులు పాల్గొన్నారు.

చెట్లను నరికిన వారిపై చర్యలు తీసుకోండి

హస్తినాపురం: పర్యావరణ పరిరక్షణ కోసం పెంచిన చెట్లను కొందరునిర్దాక్షిణ్యంగా నరికివేస్తున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడని టీచర్స్ కాలనీ చెట్ల పరిరక్షణ కమిటీ కో ఆర్డినేటర్ వి.సన్నీహెరాక్లియస్ ఆవేదన వ్యక్తం చేశారు. చెట్లను నరికిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని రంగారెడ్డి జిల్లా మంఖాల్ ఫారెస్ట్ రేంజ్ అధికారికి ఫిర్యాదు చేశారు. నాగార్జున సాగర్ రహదారి పక్కన ఉన్న పంచాయతీ రాజ్ టీచర్స్ కాలనీలోని ఓ అపార్ట్ ముందు ఏపుగా పెరిగిన చెట్లను ఎవరు పడితే వారు నరికివేస్తున్నా అటవీశాఖ అధికారులు పట్టించుకోవడంలేదని, ఉన్నతాధికారులు స్పందించి చెట్లను నరికిన వారిపై చర్యలు తీసుకోవాలని సన్నీ హెరాక్లియస్ కోరారు.

బెల్ట్ షాపులపై పోలీసుల దాడి

- రూ.58 వేల విలువైన మద్యం పట్టివేత


పోలీసులు పట్టుకున్న మద్యం బాటిళ్లు

హయత్‌నగర్: అక్రమంగా మద్యం విక్రయిస్తున్న పలు బెల్ట్ షాపులపై పోలీసులు దాడి చేసిన ఘటన హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం... వినాయక నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ఉండేందుకు అధికారులు గురువారం వైన్ షాప్‌లను మూసివేయించారు. దీనిని ఆసరా చేసుకొని కొందరు బెల్ట్ షాపుల ద్వారా అక్రమంగా మద్యం విక్రయించారు. ఈ సమాచారం అందుకున్న పోలీసులు ఏడు చోట్ల దాడులు నిర్వహించిన పోలీసులు రూ.57,915 విలువైన మద్యం బాటిళ్లను సీజ్ చేయడంతో పాటు ఏడుగురిని అరెస్ట్ చేశారు. సీఎస్ఆర్ కాలనీకి చెందిన శంకర్, అయ్యప్ప కాలనీకి చెందిన రాయి దుర్గమ్మ, బ్రాహ్మణపల్లికి చెందిన మల్లేష్, కుంట్లూర్ జయప్రకాష్ కాలనీ తన్నీరు అంజనేయులు, మునగనూర్ బ్యాంక్ కాలనీకి చెందిన కమలమ్మ, తొర్రూర్‌కు చెందిన నక్కని నిర్మలమ్మ, కుంట్లూర్ అంజనాద్రి కాలనీకి చెందిన బానోతు కోమిటిలపై పోలీసులు కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నాగోలు ఠాణా పరిధిలో.. ఐదుగురి అరెస్టు

నాగోలు: నాగోలు ఠాణా పరిధిలో నిమజ్జనం రోజు అక్రమంగా మద్యం విక్రయించిన ఐదుగురిని పోలీసులు అరెస్టు చేసి వారి వద్ద నుంచి పెద్ద సంఖ్యలో మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..నాగోలు గ్రామంలో శివరం కిషన్, అబ్దుల్‌పూర్ గ్రామంలో భాస్కర్, నాగోలులో భద్రయ్య, బండ్లగూడలో రాజమణి, తట్టిఅన్నారంలో సరస్వతి అక్రమంగా మద్యం విక్రయిస్తున్నట్టు పోలీసులకు సమాచారం అందింది. పోలీసులు వారి ఇళ్లపై దాడి చేసి 443 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసిన పోలీసులు ఐదుగురినీ శుక్రవారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

కూరగాయల ధరలు

దిల్‌సుఖ్‌నగర్: సరూర్‌నగర్/వనస్థలిపురం రైతుబజార్లలో కూరగాయల ధరలు (కిలో...రూపాయల్లో...) టమోటా 11, వంకాయ 28, బెండ 23, పచ్చిమిర్చి28, కాకర 23, బీర 23, క్యాలీఫ్లవర్ 18, క్యాబేజీ 15, కారెట్ 23. దొండ 23, ఆలు 21, ఉల్లి 26, గోకర 23, దోస 13, సొర 11.

ఖాతాదారులకు మెరుగైన సేవలందించాలి: ఎమ్మెల్యే


ఫెడరల్ బ్యాంక్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

వనస్థలిపురం: బ్యాంకులు ఖాతాదారులకు మెరుగైన సేవలందించాలని, పెరుగుతున్న కాలనీలు, జనాభా దృష్ట్యా బ్రాంచిల సంఖ్యను పెంచాలని ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం హస్తినాపురం ఈస్ట్‌లో సాగర్ రహదారిపై నూతనంగా ఏర్పాటుచేసిన ఫెడరల్ బ్యాంక్‌ను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. బ్యాంక్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్, జోనల్ హెడ్ దిలీప్ మాట్లాడుతూ, తమ ఫెడరల్ బ్యాంక్ 29వ బ్రాంచిని హస్తినాపురంలో ఏర్పాటు చేశామన్నారు. ఆధునిక సౌకర్యాలతో ఖాతాదారులకు నాణ్యమైన సేవలు అందించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కర్మన్‌ఘాట్ హనుమాన్ టెంపుల్ చైర్మన్ నల్ల రఘుమారెడ్డి, బ్యాంక్ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ శాలినీ వారియర్, ఎగ్జిక్యూటీవ్ వైస్ ప్రెసిడెంట్ నంద కుమార్, వైస్ ప్రెసిడెంట్ జోస్ థామస్, బ్రాంచి మేనేజర్ శ్రవణ్, నాయకులు జయపాల్‌రెడ్డి, వాయుకుమార్, అరవింద్‌రెడ్డి పాల్గొన్నారు.


పెద్ద చెరువులోని నిమజ్జన కొలనులోని వ్యర్థాలను తొలగిస్తున్న సిబ్బంది


కొలనులోని విగ్రహాల వ్యర్థాలను తొలగిస్తున్న సిబ్బంది

నిమజ్జన వ్యర్థాల తొలగింపు

మన్సూరాబాద్: మన్సూరాబాద్ పెద్దచెరువు ప్రాంగణంలోని నిమజ్జన కొలనులో గణనాథుని నిమజ్జన కార్యక్రమం శుక్రవారం తెల్లవారుజాము వరకు కొనసాగింది. సుమారు 600పైగా వినాయక విగ్రహాలను ఇక్కడ నిమజ్జనం చేశారు. గురువారం ఉదయం నుంచి శుక్రవారం తెల్లవారుజాము వరకు 120పైగా విగ్రహాలను నిమజ్జనం చేసినట్లు జీహెచ్ఎంసీ సిబ్బంది తెలిపారు. ఇలా ఉండగా, పెద్ద చెరువులోని నిమజ్జన కొలనులో విగ్రహాల వ్యర్థాల తొలగింపు పనులను జీహెచ్ఎంసీ సిబ్బంది వెంటనే చేపట్టారు క్రేన్‌ల సహాయంతో వ్యర్థాలను తొలగించి డీసీఎంల్లో డంపింగ్ ప్రాంతానికి తరలిస్తున్నారు.

కొనసాగుతున్న నిమజ్జనం

చైతన్యపురి: సరూర్‌నగర్ మినీట్యాంక్‌బండ్ వద్ద గణేశ్ నిమజ్జన కార్యక్రమం శుక్రవారం కూడా కొనసాగింది. గురువారం వరకు ఎనిమిది క్రేన్లు ఉండగా, ప్రస్తుతం మూడు క్రేన్లను మాత్రేమ అందుబాటులో ఉంచారు. మరో రెండు రోజులు గణనాథులు నిమజ్జనానికి తరలిరావచ్చని భావిస్తున్నారు. నిమజ్జనం సందర్భంగా చెరువు నీటిలో చేరిన వ్యర్థాలను జీహెచ్ఎంసీ సిబ్బంది తొలగించే పనిలో పడ్డారు.

రాచకొండ సీపీ సందర్శన

రాచకొండ పోలీస్ కమిషనర్ డీఎస్ చౌహాన్ గురువారం అర్ధరాత్రి సరూర్‌నగర్ మినీ ట్యాంక్‌బండ్ వద్దకు వచ్చి నిమజ్జన తీరును పరిశీలించారు. బందోబస్తు వివరాలను ఎల్‌బీనగర్ డీసీపీ సాయిశ్రీ, ఏసీపీ జానకిరెడ్డి, సరూర్‌నగర్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్‌లను అడిగి తెలుసుకున్నారు.

ఏరోజు.. ఎన్ని విగ్రహాలు నిమజ్జనం

21న	62
22న	132
23న	483
24న	472
25న	135
26న	212
27న	431
28న	615


సరూర్‌నగర్ చెరువు వద్ద నిమజ్జన తీరును అడిగి తెలుసుకుంటున్న సీపీ డీఎస్ చౌహాన్


సరూర్‌నగర్ చెరువు వద్ద నిమజ్జన దృశ్యం

పోటీ పడి.. లడ్డూ సాధించి!

ఎల్‌బీ నగర్/మలక్‌పేట జోన్ బృందం: నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మండపాల్లో ప్రతిష్ఠించిన గణేశుడితో పాటు పూజలందుకున్న లడ్డూలకు పలు ప్రాంతాల్లో గురువారం రాత్రి వేలం పాట నిర్వహించారు. ఇందులో పలువురు పాల్గొన్నారు. పోటా పోటీగా అధిక మొత్తానికి పాట పాడి లడ్డూలను సొంతం చేసుకున్నారు. వేలంలో వినాయకుడి లడ్డూ దక్కడం తమ అదృష్టంగా భావిస్తున్నామని వారు పేర్కొన్నారు.


సాహెబ్‌నగర్‌లో శ్రీరామ్ గణేశ్ యూత్ అసోసియేషన్ గణపతి లడ్డూను రూ. 5,00,001 లకు దక్కించుకున్న వినయ్‌గౌడ్


హస్తినాపురం విశ్వేశ్వరాయ ఇంజనీర్స్ కాలనీలో లడ్డూను రూ. 2,13,116 లకు కైవసం చేసుకున్న చల్లా శ్రవణ్‌కుమార్‌రెడ్డి


హస్తినాపురం డివిజన్ అగ్రికల్చర్ కాలనీలోని గణేశ్ లడ్డూను రూ. 5.10 లక్షలకు దక్కించుకున్న గడ్డం నవీన్‌రెడ్డి


లింగోజిగూడ సాయిరాంనగర్ కాలనీలో కాలనీ సంక్షేమ సంఘం లడ్డూను రూ. 1,11,000 లకు దక్కించుకున్న కోడి రాజశేఖర్ నేత


హయత్‌నగర్ ముదిరాజ్ కాలనీలో గణపతి లడ్డూను రూ. 1,10,000 లకు సొంతం చేసుకున్న బొంగు నాగరాజు దంపతులు


గడ్డిఅన్నారం డివిజన్ నేతాజీనగర్ కాలనీలోని శ్రీలక్ష్మి అంబికా రెసిడెన్సీ అపార్ట్‌మెంటులోని లడ్డూను రూ.1.72 లక్షలకు స్వాతి నాగేశ్వరరావు, పట్టు వస్త్రాలను రూ.1.01 లక్షలకు రజనీ వివేకరావు కైవసం చేసుకున్నారు


వనస్థలిపురం అభిమన్యు యూత్ అసోసియేషన్ గణపతి లడ్డూను రూ. 4,36,800 లకు దక్కించుకున్న గంగిరెడ్డి రాధాకృష్ణారెడ్డి


దిల్‌సుఖ్‌నగర్‌లో హైదరాబాద్ రంగారెడ్డి జిల్లాల రైస్ మిల్లర్స్ అసోసియేషన్ గణేశ్ మండపంలోని లడ్డూను రూ.1,71,888 లకు కైవసం చేసుకున్న అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణ


మలక్‌పేటలో ఆలే నరేంద్ర సేవాదళ్ వినాయకుని లడ్డూను రూ. 4.10 లక్షలకు వేలంలో దక్కించుకున్న కాశ పుల్లప్ప కుటుంబసభ్యులు